# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 22
30-5-1986
శుక్రవారం
12 పేజీలు: రూపాయి


భక్తుల ప్రాణాలతో ఆటలాడింది...

# అగ్నిదేవుడు కాదు- ఆలయాధికారులే!

గుండెలు కుమిలే ఘోరకలి
పెంచలుకోన అగ్ని ప్రమాదం!

23 తేది ఉదయం పెంచలకోనలో జరిగిన అగ్నిప్రమాదం మహావిపాదమైనది; కోరినకోరికలు తీర్చే కొండంత దేవుడని నమ్మి, కొండలెక్కి కోనకుపోతే, అగ్నిపుట్టించి, భక్తుల ప్రాణాలతో ఆటలాడి. ఆనందించాడు పెంచలనరసింహస్వామి.

నెల్లూరుజిల్లాకు అగ్నిప్రమాదాలు కొత్తకాదు; వేలాది ఇళ్ళే బూడిదైన సంఘటనలూ జరగకపోలేదు, అయితే ఇంత దారుణమైన, బీభత్సమైన ప్రమాదం జిల్లాలో ఎప్పుడూ జరగలేదు; నెల్లూరు జిల్లా చరిత్రలో ఇదొక నల్లటిరోజు.

ఈ ప్రమాదంలో మృతులసంఖ్య ఈరోజు (30 తేది) వరకు ఐదు; మరొక ఐదారుమంది పరిస్థితి ప్రమాదకరంగా వుంది. అయితే గాయపడినవారు వందల్లో వున్నారు. కొందరైతే కాలి బొటనవ్రేలు నుంచి తలవెంట్రుకలవరకు కాలి, మాడి పోయినట్లు కన్పిస్తున్నారు; కొందరికి చేతులు, కాళ్ళుకమిలిపోయాయి; ఎక్కువ మందికి వీపుభాగం వడలిపోయింది. క్షతగాత్రులలో అధికసంఖ్యాకులు స్త్రీలు. పిల్లలు. అరేడేళ్ళ పసిబిడ్డలుకూడా వళ్ళంతా, బొబ్బలతో ఆస్పత్రిపాలైనారు. ఈ ఎండలలో, డాక్టర్లు ఎంత వైద్యంచేసినా, వారనుభవిస్తున్న యాతన చూస్తుంటే, గుండె ద్రవించిపోతూంది.


ఇంతకూ ఈ ప్రమాదం ఎట్లా జరిగింది? ఎందుకు జరిగింది? దీన్ని నివారించడంలో అధికారులు ఎందుకు విఫలమైనారు? ఇన్నివందలమంది ప్రాణాలకు ముప్పుకలిగేటంతగా ప్రమాదం ఉధృతరూపం ధరిస్తుంటే, దాన్ని ఆపడానికి ఎవరైనా ప్రయత్నించేరారా? చేస్తే ఆ ప్రయత్నాలేమిటి? ప్రమాదం తర్వాత అయినా, బాధితులను రక్షించడానికి ఏదైనా ప్రయత్నాలు చేశారా?

దురదృష్టమేమిటంటే, ఇటువంటి ప్రశ్నలు ఎన్ని వేసుకుంటూపోయినా, అన్నింటికీ సమాధానం దేవస్థాన అధికారుల నిర్లక్ష్యం, నిర్వాపృతలుగానే కన్పిస్తున్నాయి.

ఎవరో అజ్ఞాతభక్తురాలు ధ్వజస్తంభం ఎదురుగా కర్పూరహారతి పట్టడంవల్ల తొలుత మంటలు లేచాయి. అసలు పెంచలకోన పద్ధతిప్రకారం, గర్భగుడిలో తప్ప, బయట ఎక్కడా కర్పూరం వెలిగించకూడదట. కానీ ఆరాత్రంతా ఎంతో మందిభక్తులు కర్పూరదీపాలు వెలిగిస్తూనే వున్నారని చెప్తున్నారు. వీరిని ఎట్లా ఎందుకు అనుమతించారు?

మంటలు రేగగానే, బయటగేటు మూసేశారట. ఊరికే మూయడంగాదు,

—కొరవ 7 పేజీలో



ఆస్పత్రిలో ఇటువంటి దృశ్యాలు పదులు, వందలు!



పెద్దాస్పత్రిలో రోగులను పరామర్శిస్తున్న ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి, ఆనం వివేకానందరెడ్డి

# "ఒరే రోడ్డు దిగి పోరా"

ముఖ్యమంత్రి
నెల్లూరు రాక-
పౌరులకు
పోలీస్
అక్షింతలు!

ముఖ్యమంత్రి శ్రీ రామారావు ఎక్కడ ఏమి మాట్లాడినా గతముప్పయ్యేండ్లలో ఏమీ జరగలేదని, దేశం అభివృద్ధినంతా ఇప్పుడు తన భుజస్కంధాలమీద వేసుకొని మోయుతేర మోస్తున్నట్లు సెలవిస్తుంటారు. మొన్న ఆదిలాబాద్ జిల్లా సందర్శంలోకూడా అదేమాట; స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి ఆదివాసుల అభివృద్ధికి కాంగ్రెస్ ఏమీ చేయలేదట: జనవాహిని లోపే ... వచ్చిన ప్రభుత్వం ... అంటే భారతదేశంలో, అందునా ఆంధ్రప్రదేశ్‌లో, ప్రతివిషయంలో తాను నూతనాధ్యాయాన్ని ప్రారంభిస్తున్నానని, తానొక వీరభోగవసంతరాయలునని రామారావుగారు పదే పదే తనకుతాను చెప్పుకుంటున్నారన్న మాట.

రాష్ట్రంలో అధికార స్వైరవిహారంగాని, ప్రభుత్వ దుర్వినియోగంగాని, పోలీస్‌జులుంగాని తెలుగ దేశంహయాంలో పుష్కలంగా మున్నెన్నడూ ఎరుము

—కొరవ 7 వ పేజీలో


స్థాపితము: 1978 ఫోన్: 312

ఉన్నతవిద్యకు ఉత్తమ శిక్షణకు

## శ్రీ వివేకానంద విద్యానికేతన్

(రెసిడెన్షియల్ హైస్కూలు)

కోవూరు. నెల్లూరు-524 137

- LKG నుండి 10 తరగతి వరకు విద్యాబోధన
- తెలుగు మాధ్యమం (మీడియం)
- సంస్కృతము, యోగాసనాలు, సూర్యనమస్కారములు, మరియు ధ్యానములో ప్రత్యేక శిక్షణ
- వైయ్యక్తిక జాతీయశీల నిర్మాణానికి మానవాభ్యుదయ శిక్షణ (బాలవికాస్) సువిశాల ప్రాంగణము, ఆహ్లాదకరమైన ప్రేమానురాగాల వాతావరణము, పౌష్ఠిక శాకాహారము.

వివరములకు

ఆర్. మాలకొండయ్య B.A., B.Ed.
కరస్పాండెంట్

ప్రాస్పెక్టస్ కొరకు రు 5/- యం. ఓ. చేయండి.
ప్రవేశమునకు ఆఖరు తేదీ జూన్ 30 1986

# పోటాపోటీగా గూడూరు కాలేజి, స్టేడియం నిర్మాణం!

గూడూరు దివ్యారుద రమణమ్మ మహిళా కాలేజి, ఎ. ఎ. ఆర్. స్టేడియం నిర్మాణాలు మరకుగా, పోటాపోటీగా జరుగుతున్నాయి. కాలేజి భవన నిర్మాణ బాధ్యత అంతా నవేరా అధినేత శ్రీ నల్లారెడ్డి శ్యామసుందరరెడ్డి తన భుజాలపై వేసుకున్నారు. ఆయన మకాం ఇప్పుడు గూడూరులోనే; మద్రాసును మరిచిపోయి నట్టున్నారు. పెద్ద అగాధంవలె వుండిన తంబిశెట్టిగుంటలో ఈకట్టడంకడుతున్నారు. మొదట ఇక్కడ నిర్మాణయత్నం ఆలపెట్టినప్పుడు అందరూ హేళనచేశారు; ఈ గుంట పూడేదేనా, కాలేజి పైకి లేచేదేనా అని; నవ్వినవాళ్ళ నోళ్ళు నిన్న ఇప్పుడు ఆశ్చర్యంతో మూతపడడంలేదు. గుంట ఉత్తరభాగంలో పునాది వేశారు; 28 స్తంభాలు పైకిలేపుతున్నారు. రెండంతస్తుల భవనం ఇది, తొలి అంతస్తులో తరగతులు, మలి అంతస్తులో సైన్సు ప్రయోగశాలం పెట్టారట విధుల గారతేలేదు.

ఇంకొక ప్రక్క, మిలిటరీ మైదానంలో ఎ. ఎ. ఆర్. స్టేడియంకూడా అంతే వేగంగా జరుగుతుంది. శ్రీ వై. గోపాలరెడ్డి రాత్రి పగలు అక్కడే వుంటున్నారు; శ్రీ గంగవట్నం దశయ్య, శ్రీ అదిశేషారెడ్డి కూడా

## జిల్లావార్తలు

నిర్వహణ బాధ్యత స్వీకరించారు. కాలేజితోపాటు స్టేడియంనుకూడా కాలేజీలు తెరిచేనాటికి పూర్తిచేయాలన్నది వీరిపట్టుదలట. ఇష్టఫల సిద్ధిరస్తు!

### అల్లూరు లైబ్రరీ తెరువరా?

అల్లూరు గ్రామపంచాయతీ నిర్వహణలోవున్న శారదా ఉచిత గ్రంథాలయానికి నెలకు రెండుపూటలుకూడా తలుపులు తీయడంలేదని, కుమారి ఎ. లలితరెడ్డి ఫిర్యాదుచేస్తున్నారు. ఇది మంచిలైబ్రరీ; దిట్టమైన భవనమేకాదు, దండిగా పాఠకులు, పుస్తకాలుకూడా వున్నాయట. సిబ్బందిలేకనే ఈ ఇబ్బందిఅని తెలుస్తూంది; పంచాయతీకి గ్రంథాలయ నిర్వహణ కష్టమైతే, జిల్లాగ్రంథాలయసంస్థతో విలీనంచేస్తే పోలేదా?

### చేజర్ల చౌకడిపో ఫిర్యాదు

చేజర్లమండలంలో చౌకడిపోలు అవినీతికి నిలయాలైనాయని శ్రీ పోకంటి శ్రీహరినాయుడు కంప్లెయింట్ చేస్తున్నారు. ఎం. ఆర్. ఒ. అతి మంచివారట; ఈ మంచితనాన్ని అలుసుగా తీసుకొని ఆర్. ఐ. సహకారంతో డీలర్లు ప్రజలను దోచుకుంటున్నారని, అన్ని వస్తువులధరలు పెంచడమేకాదు, కొన్ని వస్తువులు అసలు గ్రామాలకే చేరడం

—కొరవ 12 వ పేజీలో



భార్య చేతిలో హతుడైన జబీర్;
పాషాణ హృదయ ఫాతిమాబేగం

# భర్తశవం ప్రక్కన కూర్చొని బిర్యాని భోంచేసిందట!

భర్త ప్రాణం నిలపడంకోసం మృత్యుదేవతతోనే సవాల్ చేసిన సాధ్వీమణుల కథలే మనకు తెలుసుకాని, భర్త శవం ప్రక్కనే కూర్చొని, ప్రియునితో కలసి బిరియాని విందు లారగించే పతివ్రతా శిరోమణుల గాథలు ఎక్కడా విని వుండం; అందులోనూ, తన చేతుల్తో, తానే హతంచేసిన పీనుగ కావడం, ఆ స్త్రీ మూర్తి పాషాణ హృదయానికి ప్రతీకగా భావించాలేమో!

నెల్లూరు అవితాథియేటర్ ప్రక్కన, 20 తేది రాత్రి జరిగిన దారుణ హత్యోదంతం వివరాలు వింటుంటే, ఇంతటి కఠినాత్ములైన స్త్రీలుకూడా వుంటారాఅని ఆశ్చర్యం కల్గుతుంది. చిన్నబజారు బంగారు వ్యాపారి పఠాణ మహమూద్ ఖానను ఆయనభార్య ఫాతిమాబేగం, తనప్రియుడుతోకలసి హత్యచేసినసంగతి పాఠకులకు తెలుసు. హత్యచేయడంలోనే కాదు, ఆతర్వాతకూడా అణువంత పశ్చాత్తాపం వ్యక్తంచేయలేదట ఆమె

## భర్తను చంపిన కసాయి భార్య

కుత్తుకలు తెగనరకడం వృత్తిగా కొనసాగించే కిరాతకులుకూడా, హత్య చేసిన తర్వాత భయపడతారు; తప్పించుక తిరుగుతారు; భయంతో వచ్చే పీడకలల నుంచి పారిపోవడానికి పీకలదాకా త్రాగు

—కొరవ 10 వ పేజీలో

# 'సౌందర్యపథగామి రవీంద్ర కవి!'

సంకుచిత జాతీయ దృక్పథంవల్లకల్గే అనర్థాలను వూహించి, ఏనాడో ప్రపంచాన్ని హెచ్చరించిన విశ్వమానవుడు, మహనీయుడు రవీంద్రనాథఠాకూర్ అని, వానార్టున విశ్వవిద్యాలయం ఇంగ్లీషు ప్రొఫెసర్ డాక్టర్ టి. ఎ. కె. రాఘవాచార్యులు అన్నారు. 24 తేది సాయంత్రం జరిగిన రవీంద్రుని 125 జయంతి సభలో 'క్రాంతికారుడు రవీంద్రుడు' అనే అంశంపై ఆయన ప్రసంగించి, అడ్వకేట్ శ్రీ పి. వి. రమణారెడ్డి, తన తల్లి స్వర్గీయ పూనూరు వెంకటసుబ్బమ్మ స్మృత్యంకంగా ఇచ్చే సన్మానం స్వీకరించారు.

భారతసాహిత్య, సాంస్కృతిక తత్వం

## సభలు

సమగ్రంగా సందర్శించాలంటే రవీంద్రుడి కళా దృష్టితోనే పరికించవలసి వుంటుంది. మానవజీవిత గమ్యంలోని పరమావధులైన మానవత, కాల్పనికత, మార్మికతలను ఆయన తన రచనలలో ప్రస్ఫుటంగా ప్రదర్శించారు; ఆయన సత్యాన్వేషి, సౌందర్యపథగామి; విశ్వమానవ కల్యాణప్రదమైన తత్వాన్ని ప్రవచించిన మహనీయుడు' అన్నారు డాక్టర్ రాఘవాచార్యులు.

రవీంద్రుడు సంపూర్ణ వైరాగ్య తత్వాన్ని అర్థంచేసుకున్నతీరు 'నేచర్ రివెంజ్' లో ప్రతిఫలిస్తూందని, జీవిత సౌఖ్యాలను అనుభవిస్తూనే తాత్విక దృష్టిని అలవరుచుకోవాలని ఆయన ప్రబోధించారని' అన్నారు.

ఈ సభను డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షించారు. యుగపురుషుడైన రవీంద్రుడికి తానుభక్తుడేతప్ప, విమర్శకుడ్ని కాదని, ఆ మహనీయుని సాహిత్య దేవాలయంలో పూజారిగామాత్రం వుంటానని అన్నారాయన. సభలో శ్రీ పి. వి. రమణారెడ్డికూడా ప్రసంగించారు. వర్ధమాన సమాజం కార్యదర్శి శ్రీ అగస్త్యరెడ్డి వెంకురెడ్డి స్వాగత వందనాలు చెప్పారు.

### మోచర్ల జయంతి

సరసకవి, సంస్కృతాంధ్ర భాషలను ఔపోసనపట్టిన మహాపండితుడు, స్వర్గీయ మోచర్ల రామకృష్ణయ్య జయంతి సభ 25 తేది జరిగింది. శ్రీ మద్దాలి మల్లికార్జునరావు అధ్యక్షించారు. గుంటూరు టి జె పి యస్ కళాశాల హిందీ శాఖాధ్యక్షుడు షేక్ మౌలాలి, రామకృష్ణయ్య కవితా వైభవంగూర్చి ప్రసంగించి, సన్మానం అందుకున్నారు. రామకృష్ణయ్య కాళిదాస నాటకత్రయాన్ని తెనుగించిన తీరు అద్భుతమన్నారాయన.

డి. వి. రమణయ్య శిష్యగారికి సన్మానం అందజేశారు; శ్రీ కొలకలూరు నారాయణరావు రామకృష్ణ కవిపై రచించిన పద్యాలను శ్రీ పునుగు శేషయ్య శాస్త్రి గాన ... చిరకాలి దాను ... కాలంలోని ... పంచ ... జాదాశీసగర్ వ్యాకరణ


—కొరవ 10 పేజీలో


నాణ్యతకు మారుపేరు ఫిలిప్స్
చక్కని కాంతికి కలకాలం మన్నికకు
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బల్బు
PHILIPS
PHILIPS
కుమార్ ఏజన్సీస్
డిస్ట్రిక్టు ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూషన్ డీలర్ ఫార్ ల్యాంప్స్ అండ్ బ్యాటరీస్
చిన్నబజారు (శిఖరంవారివీధి) నెల్లూరు-1
ఫోన్ : 6636






అపార్ట్‌మెంట్స్‌కు స్థలము
★ నెల్లూరు టౌన్ సెంటర్ రైల్వేస్టేషన్‌కు, బస్టాండుకు అన్నిటికి అందివుచ్చుకున్నంత దూరంలో 500 అంకణముల స్థలము.
★ నెల్లూరు టౌన్‌లో బ్రాందిషాపు అమ్మకమునకు కలవు
వి. ఆర్. ట్రేడ్ లింక్స్
అత్తితోట అగ్రహారం (ఫోన్ : 6830) నెల్లూరు-1.


Phones: 5967
4644
INFANT JESUS
PUBLIC SCHOOL
NELLORE-524 004
Recognised by C B S E
New Delhi.
Announces Admissions into
L. K. G., U. K. G., and
Class I to X.
Both for Residential and Non-Residential Students for the Academic Year 1986-'87
For details Contact:
JOSEPHINA, M. A., B. Ed.,
Correspondent.

**ST. PETER'S HIGH SCHOOL**
Ranganayakulapet - NELLORE-524 001.
**9th Class English Medium Section**
Happy to announce starting of English Medium Section in 9th Class from June 1986. Intending Candidates may contact the Head-master from 1st of June 1986.

Rev. Fr. G. JOSEPH, B. A., B. Ed., Correspondent.
M. VENKATADRI, M. A., B. Ed., Head-master.



**వెంకటాచలంవద్ద 10 ఎకరాలు**
మద్రాసు, కలకత్తా నేషనల్ హైవేస్ మీద, వెంకటాచలమునకు 1 కి: మీటరు దక్షిణంగా పరిశ్రమలకు వాణిజ్యపంటలకు అనువుగా ఉన్న 10 ఎకరముల భూమి అమ్మబడును. అందులో 42' లోతు 30' వ్యాసము కలిగిన బావికూడా కలదు. వివరములకు;
జి. వి. రమణారెడ్డి.
9/92, పోలీసు కాలని (ఫోన్; 5325) దర్గామిట్ట, నెల్లూరు.



నేరుగా మీ పేరుతోనే
**vespa** PL 170 స్కూటర్ కొనండి
-: స్కూటర్ల ధర :-
ఇండికేటర్లు లేకుండా రు. 9,862/-
ఇండికేటర్లతో .... రు. 10,359/-

ముందుతరపు సాంకేతిక పరిజ్ఞానం...
నడిపిపరీక్షించండి-నాణ్యత ననుభవించండి.



150 సిసి శక్తి
100 సిసి యొక్క ఇంధన సామర్థ్యం
**వెస్పా పియల్ 170**
*మీ కింతటి ఔన్నత్యం అపూర్వం*
ఇది
ఎ పి స్కూటర్స్-పియాజియో
సృష్టి

ప్రెస్టీజ్, మెజస్టిక్, హాకిన్సు, ప్రెషరు కుక్కర్లు విజయ్ మిక్సీలు వాయిదాల పద్ధతిలో మావద్ద లభించును.
-: అడ్రసు మార్పు :-
దర్గామిట్టనుండి క్రింది అడ్రసుకు మార్చబడినది.
**శ్రీ వెంకటరమణ ఏజెన్సీస్**
-సేల్స్ & సర్వీస్-
(డా. P S R K మూర్తి & డా. మాతెకొండయ్య ఆస్పత్రుల ఎదురుగా)
13/293, తిప్పరాజువారివీధి (ఫోన్: 6757) నెల్లూరు



సేల్స్ అండ్ సర్వీసు
**శ్రీ వెంకటరమణ స్టీల్ హౌస్**
చిన్న బజారు (ఫోన్ : 6646) నెల్లూరు
ప్రెస్టీజ్, మెజస్టిక్, హాకిన్స్ ప్రెషర్ కుక్కర్లు, విజయ మిక్సీలు వాయిదా పద్ధతిన లభించును.


## నెల్లూరు ముచ్చట్లు
విహార్యకుడు

### రామానాయుడు జయంతి

జమీన్‌రైతు స్థాపకుడు స్వర్గీయ నెల్లూరు వెంకట్రామానాయుడు జయంతి సభ 3 తేది సాయంత్రం 6-30 గంటలకు టౌన్‌హాలులో జరుగుతుంది. శ్రీ వి. ఎస్. ఆర్. కృష్ణ జర్నలిజంపై ప్రసంగించి రామానాయుడు అవార్డు స్వీకరిస్తారు; ఆచార్య ఆత్రేయ, డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి పాల్గొంటారు. జమీన్‌రైతు పాఠకులు, అభిమానులు అందరికి ఇదే మా ఆహ్వానం.

### మండే ఎండలు

ఎండలు నిజంగానే మండిపోతున్నాయి; 25 తేది నుంచి రోహిణీ కార్తె ప్రవేశించింది-రోళ్ళు పగులగొట్టి పోతుందేమో! 28 తేది రాత్రి మాత్రం నాలుగు చినుకులు రాలాయి. అక్కడక్కడా మంచి జల్లే కురిసింది. వానకుతోడు బ్రహ్మాండమైన గాలి; దానిఫలితమేమో 29, 30 తేదులలో ఉష్ణోగ్రత ఉపశమించింది. ఈ కాలంలో ఎండ, గాలిలో తేమ వివరాలివి-

| తేది | ఎండ (ఫారెన్‌హీట్) | గాలిలో తేమశాతం |
|---|---|---|
| 23 | 108.1 | 48 |
| 24 | 109.8 | 52 |
| 25 | 109.2 | 50 |
| 26 | 109.4 | 52 |
| 27 | 108.7 | 55 |
| 28 | 108.7 | 28 |
| 29 | 96.4 | 39 |

### ఇంటర్ ఫలితాలు

సీనియర్ ఇంటర్మీడియెట్ పరీక్షలలో మరిరెండు కాలేజిల ఫలితాల వివరాలు వచ్చాయి. బ్రాకెట్లలోనివి ఫస్ట్‌క్లాసులు.

| కాలేజి | హాజరైనవారు | ఉత్తీర్ణులు | శాతం |
|---|---|---|---|
| మూలాపేట | 174 | 74 (18) | 44.5 |
| కోట | 27 | 16 (3) | 59.3 |

### 7 వ తరగతిలో 9 స్కూళ్ళకు సున్న

7 వ తరగతి పరీక్షలకు జిల్లాలో 20330 మంది హాజరైతే 13513 పాసైనారు. 66.5 శాతమన్నమాట. 71 స్కూళ్లు నూటికి నూరుశాతం ఉత్తీర్ణత సాధిస్తే 9 స్కూళ్లు గుండుసున్నా కొట్టాయట.

### ఊటీలో ప్రమాదం

మందర డీలక్స్ థియేటర్ యజమాని ప్రస్తుతం హైదరాబాదులో సినిమావ్యాపారం చేస్తున్న సంపన్నుడు శ్రీ ఆవం గోపాలకృష్ణారెడ్డి, 27 తేది ఊటీలో జరిగిన కారు ప్రమాదంలో గాయపడ్డారు; ఆయన భార్య డాక్టర్ భారతి, కుమారుడు కుమార్తెకు కూడా దెబ్బలు తగిలాయి. కొత్త హోండా కారుకొని, వేసవి విడిదికిపోయి తిరిగి వస్తుండినారట; బ్రేకులు ఫెయిల్ అయి, ఘాట్‌రోడ్డులో చెట్టుకు గుద్దుకున్నారట. అదృష్టం బాగుండబట్టి, పెద్ద ప్రమాదం తప్పింది.

- డాక్టర్ భారతి బెర్ట్ జ.పి శ్రీరాము
ల ప్రాక్టీ మార్తె

### క్యారమ్స్ పోటీలు

సౌత్‌జోన్ క్యారమ్స్ పోటీలు 30తేది ఉదయం మెక్లిన్స్ క్లబ్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైనాయి; 1 తేది దాకా జరుగుతాయి; మద్రాసు, హైదరాబాదు, కేరళ, బెంగుళూరుల నుంచి జాతీయస్థాయి ఆటగాళ్ళువచ్చారు. అరుదైన పోటీలివి.

నె. జి. క్యారమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, పొట్టెపూడి సర్పంచ్ శ్రీ సుధీర్‌రెడ్డి వీటిని నిర్వహిస్తున్నారు.

### డాక్టర్ నాయుడు

పెద్దాస్పత్రి మాజీ సూపరింటెండెంట్, ప్రముఖ సర్జన్ డాక్టర్ వై. యానాది నాయుడు నెల్లూరులోనే ప్రాక్టీసు పెట్టారు. గాంధీనగర్, సాయిబాబా మందిరంవీధిలో ఆయన క్లినిక్ ప్రారంభమైంది.

### బాస్కెట్‌బాల్

అంతర్‌జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు వి. ఆర్. కాలేజి మైదానంలో 27 తేది నుంచి జరుగుతున్నాయి. ఈ రోజు (30 తేది) ఫైనల్స్. హైదరాబాద్‌తోసహా 18 జిల్లాలజట్లు పాల్గొంటున్నాయి. అర్ధరాత్రివరకు క్రిక్కిరిసిన ప్రేక్షకులతో కోలాహలంగా సాగుతున్నాయి.

తొలిరోజు ఈ పోటీలను కరెంట్ ఎస్. ఇ. శ్రీ ఇ. వై. వి. రెడ్డి ప్రారంభించారు; నె. జి. బా. బా. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆనం వివేకానందరెడ్డి అధ్యక్షించారు.

### నీటిమట్టం

| | |
|---|---|
| కనిగిరి రిజర్వాయరు | 10.2 అ. |
| సర్వేపల్లి | 5.0 అ. |
| నెల్లూరు చెరువు | 11.7 అ. |

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| 9672 | పుట్టి | 1400-00 |
| 9674 | .. | 1425-00 |
| ఐ. ఆర్. 20 | | 1350-00 |
| 2508 | .. | 1300-00 |


**ఇల్లు అమ్మబడును**
నెల్లూరు ఉస్మాన్‌సాహెబ్ పేటలోని 4/691 నంబరు గల ఇల్లు (సుమారు 11 అంకణముల ఖాళీస్థలములో 2½ అంకణముల సిమెంటు రేకులతో కట్టబడినది) అమ్మకమునకు సిద్ధముగా వున్నది. కొనదలచినవారు మాతో సంప్రదించండి.
బ్రాంచి మేనేజరు
**శ్రీరామ్ ఇన్వెస్ట్‌మెంట్స్ (ప్రై) లిమిటెడ్**
5/944, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు-2. ఫోన్ : 6210



పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి కార్యాలయము, నెల్లూరు
**సవరణ**
ఈ ఆఫీసుయొక్క టెండరు నోటీసులు 4/86-87 & 5/86-87 లలో పిలిచిన టెండర్లు ఈ క్రింది తేదులకు మార్చబడినది.
టెండర్లు స్వీకరించు తేది : 4-6-86
షెడ్యూల్సు జారీచేయునది : 3-6-86
దరఖాస్తులు స్వీకరించు చివరిరోజు : 2-6-86
యం. సుబ్రహ్మణ్యంరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీరాజ్, నెల్లూరు.



Estd. : 1985. **SRI** Phone: 3448.
**RAJU TUTORIALS**
Opp. Fish Market, Big Bazaar,
NELLORE - 524 001.
*10వ తరగతి*
స్కూలు విద్యార్థులకు క్లాసులు జూన్ 2 నుండి
**INTER Sept. Batch**
**Classes from 9th June '86**
ఆంధ్రా మెట్రిక్
ప్రమోషన్‌కొరకు 10వ తరగతి అవసరమైన ఉద్యోగులందరికి మంచి అవకాశము, మెట్రిక్‌కు మావద్ద పోస్టల్ కోచింగ్ కలదు. 10వ తరగతికన్నా మెట్రిక్ పాసవడం సులభం! '87 మార్చిలో జరుగు మెట్రిక్ పరీక్షలకు Exemption Fees చెల్లించుటకు ఇదేసమయం. వివరాలకు వెంటనేవచ్చి కలవండి,
-K. P RAJU
Principal & Correspondent



'మన్నెంలో మొనగాడు' లో అర్జున, వెన్నెల

# "ఉత్తమ నటి అవార్డు రాధకు రావలసింది!"

ఎ. వి. ఎం. స్టూడియో 4 వ ఫ్లోర్ బయట రాధతల్లి సరసమ్మ. కొందరి ముందు తన ఆక్కసును వెళ్ళగక్కుతోంది. "ఈ ఏడు జాతీయ అవార్డుల కమిటీలో ప్రేమ్‌నజీర్ వున్నప్పుడే అనుకున్నాను మా అమ్మాయికి జాతీయ అవార్డు రాదని. నేను కాంగ్రెస్-ఐ. ప్రేమ్‌నజీర్ కొత్త పార్టీ స్థాపించాలనుకున్నాడు. వద్దని హితవు చెప్పాను. అందుకే అతనికి నేనంటేమంట. "సింధుభైరవి" చిత్రంలో సుహాసినికన్నా 'మొదల్ మరియాదై' చిత్రంలో మా రాధ ఎన్నోరెట్లు అద్భుతంగా చేసింది. అయినా, మా అమ్మాయికి అవార్డు రాకుండా చేశారు. ఈ అవార్డు మా అమ్మాయి నటజీవితానికి గీటురాయి కాదు. మా అమ్మాయి పరమభక్తురాలు. అయ్యప్పస్వామినే నమ్ముకొనివుంది. ఎప్పుడైనా ఒకసారి ఈ అవార్డు వచ్చి తీరుతుంది"

వింటున్న ఒకవ్యక్తి ఈ మారు అవార్డుల నిర్ణయంలో ఎలాంటి అవకతవకలు జరగలేదని ఎంత నచ్చజెప్పడానికి ప్రయత్నించినా లాభంలేకపోయింది.

కాకిపిల్ల కాకికి ముద్దు, అని ఊరికే అన్నారా?

## సుమన్‌కు జైలుశిక్ష తప్పదా?

బెయిల్ మీద విడుదలై చెంగల్పట్టులో ఉంటూ, ఎ. వి. ఎం స్టూడియోలోనే షూటింగులో పాల్గొనే సుమన్‌కు ఇంకా దుర్దశగానేవుంది. "సుమన్ జామీనును రద్దుచేసి, అయన్ని మళ్లి జైల్లోవేయాలి" అని తమిళనాడు ప్రభుత్వం తరపున వకీల్ శ్రీమతి పద్మిని జేసుదొరై మే 21 వినతిచేశారు. గతసంవత్సరం ఏప్రెల్ 21న ఖైదుచేయబడిన సుమన్ సెప్టెంబరు 31వరకు కారాగారంలో ఉన్నాడు. అంటే, మొత్తం 4 నెలల 10 రోజులే తన్నమాట. కాని, తమిళనాడు గూండా విరోధక చట్టప్రకారం ఏడాదిపాటు జైలుశిక్ష అనుభవించాలి. ఇంకో 7 నెలల 20 రోజులు జైలులో వుండాలన్నమాట. మద్రాసు హైకోర్టులో, సుప్రీంకోర్టులో కూడా సుమన్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వబడింది. సుమన్ తరపు వకీలు శ్రీ జి. రామస్వామి మరో పిటిషన్ దాఖలు చేయడానికి మే 27 తేదీవరకు గడువు కోరారు, ఆతర్వాతే సుమన్ పరిస్థితి ఏమవుతుందో తెలుస్తుంది.

సుమన్‌తో కొత్తగా చిత్రాలు ప్రారంభించిన కొందరు నిర్మాతలే అయోమయావస్థలో పడ్డారు.

—తరువాయి 8 పేజీలో




Vijay - a friend of your family

సేల్స్ మరియు సర్వీస్ :

బాబు ఎలక్ట్రానిక్స్

కాపువీధి (ఫోన్: 4212) నెల్లూరు


# పరిశ్రమ బాగుపడడం ప్రభుత్వానికి ఇష్టంలేదా?

వినోదపు పన్ను వసూళ్ళలోని అక్రమాలను అరికట్టేందుకని తెలుగుదేశం ప్రభుత్వం అమలులోకి తెచ్చిన స్లాబ్ పద్ధతిలో ఎన్నో లొసుగులున్నాయి. ఇది భారీయెత్తున చిత్రాలు నిర్మించేవారికే లాభసాటిగా వుంది. థియేటర్లవారికి అంతగా వుపకరించడంలేదు.

అయిదేళ్ళ తర్వాత ప్రదర్శించే పాత చిత్రాలకు 20 శాతం వినోదపుపన్ను రాయితీని ప్రభుత్వం ప్రకటించింది. దీని వల్లకూడా నిర్మాతలకు ఒరిగేదేమీలేదు. కొత్త చిత్రాలకే థియేటర్లు దొరకడం కష్టంగావున్నప్పుడు అయిదేళ్ళ తర్వాత పాతబడిపోయిన చిత్రాలకు థియేటర్లు ఎక్కడ దొరుకుతాయి? ఒకవేళ దొరికినా కొంత కాలపరిమితికి లోబడి ఆ చిత్రాలను కొన్నవారికే లాభిస్తుందిగాని, నిర్మాతలకు ఏమొస్తుంది?

ఇలాంటి పరిస్థితిలో తెలుగు చిత్ర పరిశ్రమ యావత్తూ హైదరాబాద్‌కి తరలి రావాలని మైకులముందు ఘోషపెట్టినందు వల్ల ప్రయోజనమేమిటి?

"సినిమారంగంనుంచి 50 శాతం పన్నులరూపేణా ప్రభుత్వం బొక్కసంలోకి చేరుతోంది. అయినా, ఈ రంగంపై ఏమాత్రం శ్రద్ధలేదు. చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి ఏమేమో చేస్తానని ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలు నీటిమూటలయ్యాయి" అని ఇటీవల మద్రాసు "కళాసాగర్" 14 వ వార్షికోత్సవంలో

మా మద్రాసు సినీప్రతినిధి

తన ఆవేదనను వేదికమీద వెలిబుచ్చారు "ఈనాడు" రామోజీరావు.

హైదరాబాదులో తెలుగు 'లలితకళాతోరణం' లో శని ఆదివారాలనాడు, సెలవుదినాలనాడు తెలుగు చిత్రాలను ఉచితంగా ప్రదర్శిస్తున్నారు. ఇందులో ఎక్కువగా ఎన్. టి. ఆర్. నటించిన చిత్రాలే వుంటున్నాయి. సరే.... ఉచితంగా సినిమాలు చూపిస్తామంటే వేల సంఖ్యలో రాకుండావుంటారా జనం? కాని, ఉచితంగా ప్రింట్లు ఇవ్వమని అడగడం చాలామంది నిర్మాతలకు బాధకలిగిస్తోంది. 'లలితకళాతోరణం' లో ఉచితంగా దాదాపు ఐదువేలమంది చూసినచిత్రాన్ని ఆ తర్వాత ఏ థియేటర్‌లోనో ప్రదర్శిస్తే, టికెట్టుకొని ఎంతమంది చూస్తారు? ప్రభుత్వం తన గొప్పకోసం నిర్మాతలను ఇలా బాధపెట్టడమా?

### వచ్చేసంవత్సరం ఎస్. గోపాలరెడ్డి డైరెక్టర్ అవుతారా?

"మనిషికో చరిత్ర" చిత్రం నుంచి "ముద్దులక్రిష్ణయ్య" చిత్రంవరకు భార్గవ్ ఆర్ట్ ప్రొడక్షన్స్ సంస్థ ప్రజలలో మంచి ఇమేజ్‌ని పెంచుకుంది. "ముద్దుల క్రిష్ణయ్య" శతదినోత్సవం జూన్ 10 న మద్రాసులోని విజయా శేషమహల్‌లో భారీయెత్తున జరగబోతూంది. నిర్మాత ఎస్. గోపాలరెడ్డి ఏడేళ్ళ అనుభవం

—తరువాయి 8 పేజీలో


# లైఫ్‌బాయ్ ఎక్కడో ఆరోగ్యం అక్కడ




లైఫ్‌బాయ్ అంటేనే ఆరోగ్యం. రోజంతా పనితో పోరాడి అలిసినప్పుడు, మీరు ఉత్సాహంగా ఆట ఆడినప్పుడు లైఫ్‌బాయ్‌తో స్నానాన్ని మించినది లేదు. మీ అలసటను పోగొట్టి మీకు మళ్లీ బాగా ఆరోగ్యంగా ఉన్న అనుభూతిని ఇస్తుంది.

లైఫ్‌బాయ్

మురికిలోని క్రిములను వదలగొడుతుంది

LINTAS L 95 203 TL

హిందూస్థాన్ లీవర్ వారి ఉత్పత్తి

# పినాకిని తీరం

కొత్త రంగా

దినపత్రికల హెడ్డింగులు చూస్తే అప్పు డప్పుడు పొరపాటు పడవలసివస్తున్నది. తెలుగు దినపత్రికలు ఇటీవల ఒక డూప్లి కేట్ రంగాను సృష్టించాయి. రంగా అనే హెడ్డింగుతోవున్న న్యూసును చూసినప్పు డల్లా ఆచార్యరంగా అనుకొని పొరపాటు పడవలసివస్తున్నది. మొత్తానికి పత్రికల వాళ్ళు భలేపని చేస్తున్నారు.

వంగవీటి మోహనరంగారావు విజయ వాడ శాసనసభ్యుడు. ఎన్. పి. వ్యాస్ మీద యుద్ధం ప్రకటించి తెలుగుదేశం ప్రభుత్వాన్ని; కట్టుబడి కాంగ్రెస్ అధ్య క్షుడు జి. యస్. రాజు మీద యుద్ధం ప్రకటించి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం వెంగళరావును ఎదుర్కొంటూ నిత్యం వార్తలలో వుంటున్నవ్యక్తి. ఇక నిత్యం మోహనరంగారావు అని పొడుగ్గా వ్రాయవలసివచ్చేసరికి పత్రికలవారు పేరుకు ముందువెనక శస్త్రచికిత్సచేసి నాలుకకు, పలుకుకు అనుకూలంగా రంగా అని ముద్దుగా పెట్టేశారు! ఆచార్య రంగా వృద్ధుడైపోయాడు; పైగా ఆయన ప్రస్తుతం ఆంధ్రలోకంటే అఖిలిండియా రంగంలో వెలుగులోవున్నారు. అందు వల్ల రాష్ట్రానికి సంబంధించి మోహన రంగారావును రంగా అనిపిలిస్తే సరిపో తుందని పత్రికలవారు అనుకున్నా అను కొని వుండవచ్చు.

పత్రికలవాళ్లు రావాలనుకుంటే వారి వారి స్వంతపేర్లతోనే ఎవరినైనా హేళనా చేయగలరు, వెలుగులోకి తేగలరు. ఆచార్య రంగాగారి అసలుపేరు గోగినేని రంగనా యకులు. బహుశా ఆయన ఆక్స్ ఫర్డ్ చదువుకు పోయినప్పుడో, మరెప్పుడో పేరును ఎన్. జి. రంగా అని మార్చు కున్నారు. అసలు రంగా గారి పేరుకు ముందున్న 'ఎన్. జి.' అంటే ఏందో నాకు మొదట మొదట అర్థం కాలేదు; తర్వాత తెలుసుకొన్నాను. రంగా గారు పేరుమార్చుకున్న తర్వాత తెలుగు పత్రికలన్నీ ఆయన్ను ఆచార్య రంగా అనే వ్రాసేవి. కాని నార్లగారు ఒకదశలో ఎత్తిపొడిచినట్టు గోగినేని రంగనాయకులు అని 'ఆంధ్రప్రభ' లో పూర్తిగా వ్రాసే వారు. ఆయనపేరు అదే; తెలుగు పత్రిక లన్నీ రంగనాయకులనే వ్రాసేవి; అయినా నార్లగారు మధ్యలో పాతపేరును వుపయో గించేటప్పటికి ఎబ్బెట్టుగా వుండేది. అసలుపేరునే పొడుగ్గా వుపయోగించి ఒక వ్యక్తిని ఏవిధంగా న్యూనతపర్చవచ్చునో ఇదొక చిన్న సాదృశ్యం.

స్వర్గీయ బండి గోపాలరెడ్డి 'జమీన్ రైతు' లో చేరి తనపేరును తెలుగులోనే 'బగోరె' అని పొడి అక్షరాలతో పెట్టు కున్నాడు. బగోరె అనేది పలకడానికి అనువుగా లేదని మా సారథిగారు దాన్ని "బం. గో. రె." గా మార్చారు. అదే ఆయనకు శాశ్వతమైన పేరుఅయింది. బండి గోపాలరెడ్డి కంటే ఆయన పాఠకు లకు బంగోరె గానే పరిచయం!

ఒకప్పుడు మేనకూరు గోపాలకృష్ణా రెడ్డిగారు జిల్లా రాజకీయాలలో తలుక్కున మెరిశారు. ఆ కాంగ్రెస్ నుండి ఈ కాం గ్రెస్ కు మారి జి. ప. ఛేర్మెన్ అయి నప్పుడొకసారి, జై ఆంధ్ర జెండా పట్టు కున్నప్పుడు మరొకసారి! ఆయన పేరు పొడుగు: తరచు వుపయోగించాలంటే కష్టంగావుండేది; దాన్ని మే గో రె అని కుదించివారాం: అసలుపేరుకంటే పొట్టి పేరే పాపులర్ అయింది! ఆయన్ను గోపాలకృష్ణారెడ్డి అని జిల్లాలో ఎవ్వరూ చెప్పేవారుకాదు; మాటల్లో మేగోరె అనే వాడేవారు. ఎందువల్లనో గోపాలకృష్ణా రెడ్డికి ఆ పొట్టిపేరు అంటే గిట్టేదికాదు: హేళనగా వుపయోగించేపేరుగా ఆయన భావించేవారు.

అట్లనే జిల్లాపరిషత్తుకూడా జి. ప. అనే పొట్టిపేరు అతికిపోయింది. ఇతరుల కొందరిపేర్లను పొట్టిగానేవ్రాసేవారుగాని, మేగోరె జి. ప. వలె అవి ప్రజల నోళ్లలో నానలేదు. అన్నీ హిట్ కావుగదా!

పేర్లలో ఇంత మజావుంది. ఏమైనా రంగా అనేపేరు ఆ రంగాకేసరి. మరొక రికి సరిపోదు. వంగవీటి మోహనరంగా రావు పేరు పొడుగు అనుకుంటే మోహన్ రంగా అని వాడండి; అంతేకాని 'రంగా' అని గందరగోళం పట్టించవద్దని, ఆపేరు పెద్దరికాన్ని అట్లనే కొనసాగనివ్వవల సిందిగా ముఖ్యంగా 'ఆంధ్రజ్యోతి' వారికి నా మనవి!

# జిల్లావార్తలు

(9వ పేజీ తరువాత)

లేదన్నది ఇతని ఫిర్యాదు సారాంశం. ఆర్. డి. ఓ. గారు ఒకసారి విచారిస్తే బాగుంటుంది.

### కావలి విశ్వోదయకు 9 లక్షల నిధులు

కావలి విశ్వోదయ బాల, బాలికల హైస్కూళ్ళలో అదనపు తరగతిగదులు నిర్మించడానికి గ్రామీణ క్రాంతిపథకం క్రింద 9 లక్షలా 20 వేలు మంజూరు చేశారు. కొత్తగకాదులేక, కాలేజీ ఆవర ణంలో కిలోమీటరు దూరం తారురోడ్డు కూడా వేస్తారట.

ఈ పనుల ప్రారంభోత్సవం సంద ర్భంగా చిన్నసభ - కావలిలో ఇప్పుడు పలుకుబడిగల్గిన నాయకుడు, డాక్టర్ నాయుడే ముఖ్యఅతిథి; రెక్టార్ శ్రీ డి. ఆర్. ఏసమయంలో తెరచాప ఎటు త్రిప్పితే, నావ సులభంగా నడుస్తుందో తెలిసినవాడుకదా.

ప్రభాకరనాయుడు డి.ఆర్. ను విశ్వో దయ సంస్థలను ఆకాశానికెత్తేశాడు. జి. ప. ఛైర్మెన్ ఈపనులన్నింటికి పునాదిరాళ్ళు వేయడంతోపాటు గత ఏడాది 10 తరగతిలో ఫస్టుమార్కులు తెచ్చుకున్న 14 మంది బాలబాలికలకు 'తెలుగు విజ్ఞానపారితోషికాలు' అంద జేశారు. యువశక్తి ఛైర్మెన్ శ్రీ టి. రమేష్‌రెడ్డి, ఆర్. డి. ఓ. శ్రీ పార్థసారథి సభలో పాల్గొన్నారు.

ఇంతకూ,నిధుల దుర్వినియోగం ఆరో పణలలో గొంతువరకు కూరుకునిపోయి వున్న విశ్వోదయ సంస్థల నిర్వాహకుల చేతికి తిరిగి ఇంతపెద్ద మొత్తంలో నిధులు ఇవ్వడం భావ్యమా?

### రేబాల స్మశానం

కోవూరుతాలూకా రేబాలలో బ్రాహ్మ ణులకు అనాదిగా వుంటుండిన స్థలాన్ని 1980 లో అప్పటి తాసిల్దారు కొందరు రైతులకు పట్టాలక్రింద ఇచ్చేశారట. ఆ రోజునుంచి ఇప్పటిదాకా బ్రాహ్మణులు బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు రోడ్డు నే స్మశానంగా వాడుకుంటున్నారట. ఇప్ప టయినా జాయింట్ కలెక్టరు స్మశాన స్థలాన్ని పునరుద్ధరించాలని కోరు తున్నారు.

### కావలి టెలిఫోన్లు దండగ

కావలిలో టెలిఫోన్లు రోజురోజుకూ అధ్వాన్నంగా తయారౌతున్నాయి. నెల్లూరుకు ట్రంకాల్ చేయాలంటే, ఎప్పుడూ 'లోర్డు అవుటాఫ్ ఆర్డర్' అనే సమాధానం; లోకల్ కాల్సు స్థితికూడా దుస్థితే: ఒకనెంబరుతిప్పితే, ఇంకొక్కటికి వస్తుంది: ఒక్కోసారి ఇద్దరు, ముగ్గురిని కలిపి వినోదిస్తారు టెలిఫోన్ శాఖీయులు.

డి. ఇ. టి. గారు కొందరు టెలిఫోన్ వినియోగదారులతో ముఖాముఖి మాట్లాడ కూడదా- ఆయనకే తెలుస్తుంది, ఈ బాధ లేమిటో!



ఉత్తరక్రియలు

3-6-1986 తేది మంగళవారం నిలుపు

4-6-1986 తేది బుధవారం ఎత్తుదేవు

బుచ్చిరెడ్డిపాళెంలో మా స్వగృహమున జరుగును,

కావున తెలియజేయడమైనది.

## • శ్రద్ధాంజలి •

## వంగల్లు చంద్రారెడ్డి

( రిటైర్డ్ మునిసిపల్ కమీషనరు )

బుచ్చిరెడ్డిపాళెం

**'86 మే 23 తేది శుక్రవారం స్వర్గస్థులైనారు**
**వారి ఆత్మకు భగవంతుడు శాంతి**
**ప్రసాదించాలని కోరుతున్నాము.**

వంగల్లు వెంకటశేషమ్మ (భార్య)
కూకటి అన్నపూర్ణమ్మ (సోదరి)
వంగల్లు శ్రీనివాసులురెడ్డి
లేబూరు సైలేష్‌కుమార్ రెడ్డి

సంపాదకుడు ముద్రాపకుడు, ప్రకాశకుడు నెల్లూరు శ్రీ... జమీన్‌రైతు ప్రెస్ 17/170. తిప్పరాజువారి వీధి నెల్లూరు-524001